www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 2 సంచిక - 57 గురువారం 2 మే 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# బెదిరిస్తే ఎదిరిస్తా



బెదిరింపులకు దిగితే నిజాంలకు, రజాకార్లకు పట్టిన గతే బిజెపికి

మోడీ, అమిత్ షా నాపై పగబట్టారు రిజర్వేషన్లు రద్దు చేస్తారన్నందుకే నాపై కేసు

కేసులకు భయపడేవాణ్ని కాను

ఇలా వ్యవహరించినందుకే కెసిఆర్‌ను ప్రజలు బొందపెట్టారు

గుజరాత్ ఆధిపత్యం ప్రదర్శిస్తే పిఎంనైనా ఎదిరిస్తా

నాకు మద్దతుగా తెలంగాణ ప్రజలు ఉన్నారు కోరుట్ల

జనజాతర సభలో నిప్పులు చెరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






**మే 1 ప్రజావినికిడి,** హైదరాబాద్:

కోరుట్ల: అధికార బలంతో, గుజరాత్ ఆధిపత్యంతో తెలంగాణ ఆత్మగౌరవాన్ని బెదిరిస్తే ఊరుకునేది లేదని 'ఖబడ్దార్ మోడీ' అంటూ సిఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. నిజామాబాద్ పార్లమెంట్ ని యోజకవర్గ పరిధిలోని జగిత్యాల జిల్లా, కో రుట్ల అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో బుధవారం జరిగిన జన జాతరసభలోఆయన ఘా టుగా ప్రసంగించారు.అధికారం ఉందనే ధై ర్యంతో బెదిరిస్తే నిజాంకు, రజాకార్లకు ప ట్టి న గతే పడుతుందని ప్రధానిని ఉద్దేశించి వ్యా ఖ్యానించారు. రిజర్వేషన్లపై బహిరంగం గా ప్రశ్నించినందుకే తనపై కేసులు పెట్టారని ఆ రోపించారు. తెలంగాణలో కిషన్ రెడ్డి, బం డి సంజయ్, అరవింద్ లాంటి బిజెపి ఎంపిలు న్నా ఇక్కడ కేసు నమోదు చేయకుండా ఢిల్లీ లో కేసులు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు.'నీ గుజరాత్ ఆధిపత్యంతో బెదిరిస్తే 40 కోట్ల నా తెలంగాణ ప్రజలు, 50 లక్షల నిరుద్యోగ యువత ఊరుకోరు' అని హెచ్చరించారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వీడియో మా ర్ఫింగ్ కేసులో ఢిల్లీ పోలీసుల నోటీసులపై స్పందించారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంటకు కోరుట్లకు చేరిన రేవంత్‌రెడ్డికి పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్య ర్థి, పట్టభద్రుల ఎంఎల్‌సి జీవన్‌రెడ్డి, కోరుట్ల కాంగ్రెస్ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఘ నంగా స్వాగతం పలికారు.

మిగతా 2లో.



# కేసీఆర్‌కు ఈసీ షాక్...

## ఎన్నికల ప్రచారంపై 48 గంటల నిషేధం

**మే 1 జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు ఎన్నికల సంఘం షాకిచ్చింది. ఆయన ఎన్నికల ప్రచారంపై కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ సీఎం ఎన్నికల ప్రచారంపై 48 గంటల నిషేధం విధించింది. కొన్నిరోజుల క్రితం ఎన్నికల ప్రచారంలో అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఈసీ సీరియస్ అయింది. దీంతో ఈ నిర్ణయం తీసుకుంది.ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేతలపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆ పార్టీ నేతలు ఫిర్యాదు చేయడంతో ఎన్నికల సంఘం స్పందించింది. ఈ నిర్ణయంతో బుధవారం రాత్రి 8 గంటల నుంచి 48 గంటల పాటు అంటే ఎల్లుండి రాత్రి 8 గంటల వరకు ఆయన ప్రచారంపై నిషేధం వర్తిస్తుంది

# 5న తెలంగాణకు రాహుల్ గాంధీ



2లో.

# కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయడం.. రేవంత్ జేజమ్మ వల్ల కూడా కాదు

## : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



# బీజేపీకి 400 సీట్లు దాటాలి...

## అందులో హైదరాబాద్ ఉండాలి

### : మాధవీలతకు మద్దతుగా అమిత్ షా ప్రచారం



**మే 1 ప్రజావినికిడి,** హైదరాబాద్:

400 సీట్లతో నరేంద్ర మోదీని మూడోసారి ప్రధానిగా చేద్దామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. ఈసారి బీజేపీకి 400 సీట్లు దాటడం ఖాయమని... అందులో హైదరాబాద్ కూడా ఉండాలన్నారు. హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి మాధవీలతకు మద్దతుగా నిర్వహించిన ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు.లాల్ దర్వాజ అమ్మవారి గుడి నుంచి సుధా టాకీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 40 ఏళ్లుగా హైదరాబాద్‌ను రజాకార్లు ఏలుతున్నారని విమర్శించారు. రజాకార్ల నుంచి హైదరాబాద్‌కు విముక్తి కల్పిద్దామన్నారు.

మాధవీలత మాట్లాడుతూ... ఈసారి మనం హైదరాబాద్‌ను గెలుచుకోవాలన్నారు. భాగ్యలక్ష్మి అమ్మవారి వల్ల, ఉజ్జయిని మహంకాళీ శక్తితో ఈసారి హైదరాబాద్‌లో కమలం పువ్వు వికసిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# దిశ నిందితుల ఎన్‌కౌంటర్ కేసు.. కీలక ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలన్న సిర్పూర్ కమిషన్

హైకోర్టును ఆశ్రయించిన పోలీసు అధికారులు

పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దని స్టే విధించిన హైకోర్టు





**మే 1 ప్రజావినికిడి,** హైదరాబాద్:

దిశ హత్యాచారం ఘటన దేశ వ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితుల ఎన్ కౌంటర్ అంశం కూడా హెడ్ లైన్స్ లో నిలిచింది. ఎన్ కౌంటర్ పై కోర్టులో కేసు నడుస్తోంది. ఎన్ కౌంటర్ పై సిర్పూర్ కమిషన్ కూడా ఏర్పాటయింది. ఈ కమిషన్ ను సుప్రీంకోర్టు నియమించింది. ఈ కమిషన్ నివేదిక కూడా ఇచ్చింది. దిశ నిందితులను ఎన్ కౌంటర్ చేసిన పోలీసు అధికారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కమిషన్ సూచించింది. అయితే సిర్పూర్ కమిషన్ నివేదిక ఆధారంగా సదరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. కమిషన్ నివేదికపై ఏడుగురు పోలీసు అధికారులు, షాద్ నగర్ తహసీల్దార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... సదరు పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవద్దని స్టే విధించింది.

# లోక్‌సభ ఎన్నికల బరిలో 525 మంది



సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ

కరాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ వెల్లడి

**మే 1 ప్రజావినికిడి,** హైదరాబాద్:

హైదరాబాద్, మే 1 : రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ తెలిపారు.ఎన్నికల పక్రియ మొదలయ్యిందని, ఏర్పాట్లు పూర్తి కావస్తున్నాయని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలను ఆయన వెల్లడిరచారు. సికింద్రాబాద్‌లో అత్యధికంగా 45 మంది, ఆదిలాబాద్‌లో అత్యల్పంగా 12 మంది పోటీ చేస్తున్నారని తెలిపారు. 285 మంది స్వతంత్రుల అభ్యర్థులు బరిలో ఉన్నట్లు వివరించారు.అభ్యర్థుల సంఖ్య దృష్ట్యా ఏడు స్థానాల్లో మూడు ఈవీఎంలు, 9 స్థానాల్లో రెండు ఈవీఎంలు ఉపయోగించనున్నట్లు తెలిపారు. శుక్రవారం నుంచి హెూం ఓటింగ్ ప్రారంభం కానుందన్నారు. హైదరాబాద్ నగరంలో 3,986 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వికాస్‌రాజ్ చెప్పారు. అన్నిచోట్లా ఓటరు స్లిప్పుల పంపిణీ జరుగుతోందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌ను జిల్లాల్లో ప్రింట్ చేస్తున్నారని చెప్పారు. ఎన్నిక విధులకు 155 కంపెనీల కేంద్ర బలగాలు వస్తున్నాయన్నారు. 2.94 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని వినియోగిస్తున్నట్లు వివరించారు. ఎన్నికల ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నెంబర్ 1950 ఏర్పాటు చేశారని.. దీని ద్వారా ఇప్పటివరకు 1,227 ఫిర్యాదులు వచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 35,809 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని చెప్పారు. 15 వేల మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని సీఈవో వికాస్‌రాజ్ వివరించారు.

# బెదిరిస్తే ఎదిరిస్తా

**(మొదటి పేజీ తరువాయి)**
పలువురు మం త్రులు, ఇన్చార్జీలు ప్రసంగిస్తుండగా సుమా రు 45 నిమిషాల పాటు సిఎం రేవంత్ వేదిక పై పార్టీ కీలక నేతలతో మాట్లాడి, ముఖ్య నా యకుల సన్మానాలు స్వీకరించి వారితో సెల్ఫీ లు దిగారు. ఢిల్లీ పోలీసుల నోటీసులో భా గంగా బుధవారం ఢిల్లీలో విచారణకు హాజ రు కావాల్సిన సిఎం రేవంత్ కోరుట్ల జన జా తర సభలో పాల్గొని, సుమారు 30 నిమిషాల పాటు వాడిగా, వేడిగా ప్రసంగించారు. మిత్రులారా%ొ%అంటూ తన ప్రసంగాన్ని ఆరంభించినముఖ్యమంత్రి మొదటగా కార్మికులందరికీ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణ ఉద్యమంలో సకల జనుల సమ్మెలో పాల్గొన్న సింగరేణి, ఆర్టిసి, విద్యు త్తు, రిక్షా, ఆటో కార్మికుల కృషి, త్యాగం మ రువలేనిదని కొనియాడారు. ప్రాణ సమానమైన కాంగ్రెస్ కుటుంబ సభ్యులారా అని సం బోధిస్తూ.. ఇప్పుడు జరుగుతున్న 18వ పార్లమెంటు ఎన్నికలు ఆషామాషీవి కావన్నారు. 400 సీట్ల నినాదంతో వస్తున్న బిజెపి ఎస్సి, ఎస్టి, బిసి రిజర్వేషన్ల ఎత్తివేతతో పాటు రా జ్యాంగ సవరణ కుట్రతో ఉందని దుయ్యబట్టారు. రిజర్వేషన్లపై బహిరంగంగా ప్రశ్నించినందుకే తనపై కేసులు పెట్టారని, తెలంగాణ లో పదేళ్ల పాలనలో 100 ఏళ్ల దోపిడీకి కారకుడైన కెసిఆర్ కూడా తన పాలనలో చేసింది ఇదే అన్నారు. ప్రశ్నించిన వారిపై తప్పుడు కే సులు పెట్టడం, జైలుకు పంపడం జరిగిందం టూ ఈ కేసులు, జైలు తనకేమీ కొత్త కాదని రేవంత్ పేర్కొన్నారు. 13 ఏళ్లు ముఖ్యమంత్రి గా, పదేళ్లు ప్రధానమంత్రిగా ఉన్న దేశ ప్ర ధాని మోడీ తన కంటే వయసులో పెద్దవాడని, వ్యక్తిగతంగా ఆయనను గౌరవిస్తానని అన్నారు.

హైదరాబాద్ అభివృద్ధి కోసం మెట్రో రైలు ఏర్పాటు, మూసీ నది ప్రక్షాళన, తాగునీటి కోసం కృష్ణా జలాల విషయమై నిధులడిగితే ఆయన మొండిచేయి చూపారన్నారు. మోడీ పదేళ్ల పాలనలో తెలంగాణకు ఇచ్చింది 'గాడిద గుడ్డు' అంటూ సభకు హాజరైన జనంతో అనిపిస్తూ, గాడిద గుడ్డు నమూనా చూపుతూ ఎద్దేవా చేశారు. నిన్న తెలంగాణకు వచ్చిన మోడీ బయ్యారం ఫ్యాక్టరీ, పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా, పసుపు బోర్డు ఏర్పాటు, షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణ గురించి మాట్లాడకుండా ప్రజలను మోసగించారని ఆరోపించారు. 43 సంవత్సరాల రాజకీయానుభవం ఉన్న నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్'రెడ్డి ఆరుసార్లు ఎంఎల్ఎగా, ఒక్కసారి ఎంఎల్సిగా, రాష్ట్ర మంత్రిగా నిస్వార్థంగా పనిచేసిన ప్రజానాయకుడని కొనియాడారు.

జీవన్'రెడ్డికి లక్ష ఓట్ల ెజారిటీ ఇస్తే ఈ కోరుట్ల, జగిత్యాల ప్రాంతాలకు కొట్లాది రూపాయల నిధులిస్తానని పేర్కొన్నారు. రాబోయే ఇండియా కూటమి ప్రభుత్వంలో జీవన్'రెడ్డిని వ్యవసాయ మంత్రిగా మనం చూడబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. మొదట జీవన్'రెడ్డి, నర్సింగరావు మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో మామిడి పరిశోధన, ప్రాసెసింగ్ కేంద్రాలతో పాటూ హార్టికల్చర్ కళాశాల ఏర్పాటు చేయాలని, షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ జరగాలని కోరిన విషయాలను తప్పకుండా పరిశీలిస్తానని సిఎం పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షుడు, ధర్మపురి ఎంఎల్ఎ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎంఎల్ఎలు ఆది శ్రీనివాస్, భూపతిరెడ్డి, మాజీ మంత్రులు షబ్బీర్ అలీ, సుదర్శన్ రెడ్డి, మహేందర్'రెడ్డి, సిపిఐ నాయకుడు చాడ వెంకటరెడ్డి, జగిత్యాల, కోరుట్ల నాయకులు పాల్గొన్నారు.

## నాగోల్ చౌరస్తా లో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరణ..



ప్రజావినికిడి,(నాగోల్):
నాగోల్ చౌరస్తా దగ్గర మేడే కార్యక్రమం లో పాల్గొన్న సీపీఐ ఉప్పల్ మండల్ సెక్రెటరీ రాం నారాయణ జైపూర్ కాలనీ సిపిఐ సెక్రెటరీ మహమ్మద్ బషీర్ అలీ భూపతి సురేష్ నరసింహారావు ఇతరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
బుధవారంరోజు కొత్తపెట్ డివిజన్ ప్రజనివాస్ ఫేస్ 2లో నిన్న విడుదలైనటువంటి పదవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు, విద్యార్థులు వనం హాసిని 10 పాయింట్స్, లోకేష్ కుమార్ 9.8, సమిత 9.8,లాహరిక 8.7,సాధించిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి బహుమతులు ప్రధానం చేశారు, అనంతరం మంచి మార్కులు సాధించారని ఉన్నత చదువులు చదివి తల్లితండ్రులకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని తెలియజేశారు.

# కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయడం.. రేవంత్ జేజమ్మ వల్ల కూడా కాదు

## తెలంగాణ అంటేనే కెసిఆర్: బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**మే 1 ప్రజావినికిడి,** హైదరాబాద్: తెలంగాణలో కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లేకుండా చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే రేవంత్ రెడ్డి వల్ల కాదు.. ఆయన జేజమ్మ వల్ల కూడా కాదు అని తేల్చిచెప్పారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మే డే వేడుకల్లో కెటిఆర్ పాల్గొని ప్రసంగించారు. చెమటబొట్టే చరిత్రకు ఆధారం అని అలిశెట్టి ప్రభాకర్ అన్నారని, శ్రా మికులే చరిత్ర నిర్మాతలు.. కార్మికులే సంపద సృష్టికర్త లు.. శ్రమైన జీవన సౌందర్యానికి సమానమైనది ఏది లేద ని మహాకవి శ్రీశ్రీ అన్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమంలో కార్మికవర్గం నిర్వహించిన పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు. సకల జనుల సమ్మెలో సింగరేణి కార్మికులు జంగ్ సైరన్ చేయడంతో విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయిందని, వారు తమ సత్తా చాటారని గుర్తు చేశారు.ఆ తర్వాత ఆర్‌టిసి కార్మికులు నిరవధికంగా అండగా నిలిచారని, పబ్లిక్ సెక్టార్‌లో పని చేసే కార్మికులు కూడా తమ విధులను బహిష్కరించి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించారు గుర్తు చేశారు. అనేక పోరాటాల తర్వాత తెలంగాణ సాధించుకున్నామని, సాధించుకున్న తెలంగాణలో అద్భుతాలు జరిగాయని కెటిఆర్ చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో చిన్నచితకా పని చేయలేదు అని, కాళేశ్వరం నిర్మించాం%ొ% కాళేశ్వరం నిర్మాణంలో వేలాది మంది కార్మికుల శ్రమ ఉందని అన్నారు. తాజ్‌మహల్‌ను తలదన్నేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నిర్మించామని, అందులోనూ మన కార్మికుల శ్రమ ఉందని, అద్భుతమైన యాదాద్రి నిర్మాణంలో వందలాది కార్మికుల శ్రమ ఇమిడి ఉన్నదని వ్యాఖ్యానించారు.

కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే కాళేశ్వరం కూల్చేయా యాదాద్రి ఆలయం, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్ర హం, కమాండ్ కంట్రోల్ సెంటర్



వంటి వాటిని కూల్చేయాలని తెలిపారు. వీటన్నింటికి మించి తెలంగాణలో కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలంటే తెలంగాణనే లే కుండా చేయాలని, ఎందుకంటే తెలంగాణ అంటేనే గుర్తొచ్చేది కెసిఆర్ అని పేర్కొన్నారు. మళ్లా తన పాత బాస్‌తో మాట్లాడుకుని అటుఇటు చేసి కలుపుకుంటే తప్ప కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేసే సత్తా రేవంత్ రెడ్డికి కానీ ఆయన ప్రభుత్వానికి గానీ లేదని అన్నారు. ఆ విషయంలో మన కు రెండో అభిప్రాయం అవసరం లేదని స్పష్టం చేశారు.

### కెసిఆర్ కార్మిక పక్షపాతి

బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కార్మిక పక్షపాతి అని కెటిఆర్ స్పష్టం చేశారు. బిఆర్ఎస్ హ యాంలో కార్మికులకు అండగా నిలిచినట్టే.. భవిష్యత్తులోనూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరో సా ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చిరుద్యోగులను కెసిఆర్ మంచిగా చూసుకున్నారని చెప్పారు. 20,455 బిఆర్ఎలను, 25 వేల ఔటో సోర్సింగ్ విద్యుత్ ఉద్యోగులను క్రమబద్ధీకరించామని తెలిపారు. 5 వేల మంది పిఎసిఎస్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీని అమ లు చేసింది కెసిఆర్ అని పేర్కొన్నారు. 3,974 మంది సెర్ప్ ఉద్యోగులకు పే స్కేల్ అమలు చేశామని, ఆర్‌టిసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసింది కెసిఆర్ ప్రభుత్వమని అన్నారు. మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా నియమించారని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పిఆర్‌సి వర్తింపజేశారని చెప్పారు. సింగరేణి లాభాల్లో 20 శాతం వాటా కార్మికులకు ఉండేదని, కానీ కెసిఆర్ వచ్చిన తర్వాత లాభాల్లో 32 శాతం వాటా ఇచ్చారని అన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ టీచర్లకు, ఆశా వర్కర్లకు, సెర్ప్ ఉద్యోగులకు, జిహెచ్ఎంసిలో పారిశుద్ధ్య కార్మికులకు కెసిఆర్ జీతాలు పెంచారని కెటిఆర్ గుర్తు చేశారు.

### మోడీ కార్పొరేట్లను పట్టించుకున్నడు కానీ కార్మికులకు చేసిందేమీ లేదు

ప్రధాని నరేంద్ర మోదీ రైతుల ఆదాయం డబుల్ చేస్తాన్నారు, కానీ చేయలేదని కెటిఆర్ అన్నారు. ప్రపంచ కుబేరుల జాబితాలో 2014లో 609వ స్థానంలో ఉన్న అదానీ ఇప్పుడు 2వ స్థానానికి ఎగబాకిందని, ఆయన సంపద లక్షల రెట్లు పెరిగిందని, దీనికి కారణం మోదీనే అని ఆరోపించారు. మోడీ కార్పొరేట్లను పట్టించుకున్నడు కానీ కార్మికులకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఏం చేశారో చెప్పే దమ్ము కూడా బిజెపి పార్టీ నేతలకు లేదని పేర్కొన్నారు. గట్టిగా మాట్లాడితే జై శ్రీరాం అంటారని అన్నారు. దేవుడిని అడ్డం పెట్టుకుని రాజకీయం చేయడం తగదని వ్యాఖ్యానించారు. శ్రీరాముడు అందరివాడు అని, లంగలకు, దొంగలకుఓట్లు వేయమని శ్రీరాముడు చెప్పలేదని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నాం కాబట్టి ప్రజ ల తరపున పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఎంపీ ఎన్నికల్లో సామాజిక న్యాయం పాటించామని, ఈ ఎన్నికల్లో 12 సీట్లు గెలిపిస్తే రాబోయే సంవత్సర కాలంలో తెలంగాణ రాజకీయాలను కెసిఆర్ శాసిస్తారని చెప్పారు. మళ్లీ తెలంగాణలో గులాబీ జెండా ఎగరబోతదని కెటిఆర్ ధీమా వ్యక్తం చేశారు.

## బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు ఓటు వేసి గెలిపించండి :కార్పొరేటర్ పవన్ కుమార్..



ప్రజావినికిడి,(కొత్తపేట):
బుధవారంరోజు కొత్తపేట డివిజన్ ప్రజనివాస్ ఫేస్ 2 బూత్ నెంబర్ 10లో అధ్యక్షుడు నరేందర్, ఇన్చార్జి కొత్త తిరుమల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ ప్రచారంలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్ పాల్గొని బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ కు ఓటు వేసి అత్యంత మెజారిటీతో గెలిపించాలని కోరారు, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బల పర్చాలని సిరియల్ నెంబర్ రెండు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ ప్రచార కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు మంచి రాజేష్,కాలనీ వాసులు మీనా కుమారి,శ్రవణ్ గౌడ్, శరత్, ఆంజనేయులు, వాసవి,నాయకులు అశ్విన్ సింగ్,నిరంకీ రవి,తోట మహేందర్ యాదవ్, రైక శ్రీనివాస్,అనిల్ కుమార్, లావణ్య, విజయ,స్వర్ణ లత గారు, చందు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడియం శ్రీహరిని కలిసిన ఉప్పల శ్రీనివాస్ గుప్త..



ప్రజావినికిడి,(వరంగల్):పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య కు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త ఈసందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పుల్లూరు మధు,తోట హరీశ్,బిజ్జల నవీన్, శ్రీధర్ వీరన్న మరియు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కొండా సురేఖ ని కలిసిన ఉప్పల శ్రీనివాస్ గుప్త..



ప్రజావినికిడి,(వరంగల్):పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ జిల్లా లో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త
సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో పుల్లూరు మధు,తోట హరీశ్,బిజ్జల నవీన్,శ్రీధర్, వీరన్న ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# 5న తెలంగాణకు రాహుల్ గాంధీ

హైదనరాబాద్: తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల రాజకీయం రసవత్తరంగా మారింది. అభ్యర్థులతో పాటు కీలక నేతల ప్రచారాలతో రాజకీయ కాక రేగుతోంది. ప్రధాన పార్టీల నుంచి కీలక నేతలు రంగంలోకి దిగడంతో విమర్శలు, ప్రతివిమర్శలతో రాష్ట్రం వేడెక్కింది.ముఖ్యంగా జాతీయ పార్టీల నేతలు రాష్ట్రానికి వస్తుండటంతో ప్రచారం మరింత ఊపందుకుంది. ఇప్పటికే మోదీ, అమిత్ షా, నడ్డా బీజేపీ తరఫున ప్రచారం చేశారు. ఇక కాంగ్రెస్ నుంచి కూడా జాతీయ నేతలు రంగంలోకి దిగుతున్నారు. ఇందులో భాగంగానే లోక్ సభ



ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల రాష్ట్ర పర్యటన ఖరారైనట్లు పీసీసీ వర్గాలు వెల్లడించాయి. ఈనెల 5వ తేదీన రాహుల్ గాంధీ నిర్మల్, గద్వాల్ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారని తెలిపాయి. ఈనెల 9వ తేదీన కరీంనగర్, సరూర్నగర్లో ప్రచారం చేయనున్నారు. ఈ నెల 6,7వ తేదీల్లో ప్రియాంక గాంధీ రాష్ట్రానికి రానున్నారు. 6వ తేదీన ఎల్లారెడ్డి, తాండూర్, సికింద్రాబాద్ ఎన్నికల ప్రచార సభలకు, 7వ తేదీన నర్సాపూర్, కూకట్పల్లిలో ప్రియాంక ప్రచారం చేయనున్నారు.

# శంషాబాద్ మండలంలో మే డే ఉత్సవాలు..

## మండలంలో వివిధ ప్రాంతాల్లో సిఐటియు జెండాను ఆవిష్కరణ..
## సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు నీరటి మల్లేష్..






ప్రజావినికిడి,(శంషాబాద్):మే1,
మే డే సందర్భంగా శంషాబాద్ మండలంలో వివిధ ప్రాంతాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించడం జరిగింది.శంషాబాద్ మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర,తొండిపల్లి, గొల్లపల్లి నర్కూడ గ్రామము,పాలమకుల్ గ్రామము తదితర ప్రాంతాల్లో సిఐటియు జెండాలను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు నీరటి మల్లేష్ మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్నటువంటి ఈ మేడే కార్యక్రమ ఉత్సవాలను శంషాబాద్ మండలంలోని
సిఐటియు ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించి న సందర్భంలో కార్మికులు తన హక్కుల కోసం కొట్లాడి సాధించుకున్న చట్టాలను అమలు చేయాలని ఒకవైపు పోరాటం చేస్తుంటే మరోవైపు మన దేశంలో పాలిస్తున్న బిజెపి సర్కారు మాత్రం కార్మికుల మీద కక్షగట్టి కార్మికుల హక్కులను కాలరాశి కార్మికులకు అనుకూలంగా ఉన్నటువంటి 44 చట్టాలను నాలుగు కోడులుగా మార్చి కార్మికులకు హక్కు లేకుండా చేయడంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తూ పెద్ద పెద్ద పెట్టుబడుదారులకు కట్టబెట్టి రేపు కార్మికులకు ఉద్యోగాలు లేకుండా అంతా కాంట్రాక్టు పద్ధతిని చేయాలనే దృక్పథంతో ఈ సర్కారు పూనుకున్నది. ఇలాగే చేస్తే కార్మికులకు ఉన్న కనీసం ఈఎస్ఐ పీఎఫ్ కనీస వేతనాలు చట్టం ఉద్యోగ భద్రత యూనియన్ పెట్టుకునేటటువంటి హక్కు ఇటువంటి ముఖ్యమైన హక్కులను కోల్పోతున్నామని అన్నారు.అందుకని ఇటువంటి హక్కులను సాధించుకోవడానికి భారతదేశంలో మోడీ సర్కార్ పై పెద్ద ఎత్తున ఉద్యమానికి కార్మికులు ఏకమై తిరిగి మా అక్కలను సాధించుకుంటామని అన్నారు.అలాగే మనదేశంలో మోడీ సర్కారు రైతులకు నల్ల చట్టాలు తెచ్చి నడ్డి విడుస్తుంది. ఇప్పటివరకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బంది పాలు పెట్టి రోడ్డున పడేసింది అని అన్నారు.ప్రజలు ఉద్యోగస్తులు కార్మికులు రైతులు ఏకమై హక్కుల కోసం మరో పోరాటం చేస్తారని ఆయన మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఈ విక్రమ్ కుమార్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఏపూరి పవన్ కుమార్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొత్తపల్లి మల్లేష్, భవన నిర్మాణ మండల అధ్యక్షుడు జె సామెల్, మున్సిపాలిటీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.నాగేష్, జిల్లా నాయకులు జయేందర్, మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు ప్రవీణ్,మున్సిపాలిటీ మండల కమిటీ సభ్యులు నర్సింగ్ రావు,ఇందిరా, యాదమ్మ సుజాత రాణి,దశరథ,రవి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రణయ్, భవన నిర్మాణ కార్మిక సంఘం నర్క డ గ్రామ అధ్యక్షుడు బోర్కుంట శీను సుధాకర్,గ్రామ పంచాయతీ జిల్లా నాయకుడు రామ్ చందర్,అండాలు, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో "నారాయణ" ఉత్తమ ప్రతిభ..



ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):
పదో తరగతి ఫలితాల్లో నారాయణ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయ ఢంకాను మోగించారనీనారాయణ స్కూల్స్ జోన్ ఏజీఎం పరమేశ్వర రావు అన్నారు. నారాయణగూడలోని నారాయణ హై స్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జీ.యం.గోపాల్ రెడ్డి, హాజరై ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి, ఏజీఎం బాల పరమేశ్వర్ రావు లు మాట్లాడుతూ,పదో తరగతి 2023-24 ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు విజయ దుందుభిని మోగించాయన్నారు. నారాయణ విద్యా సంస్థలు అన్ని బ్రాంచీలలో 1702 విద్యార్థులు 10 జీ.పి.ఏ సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ జోన్ లో ఎవరైతే 10 జీ.పి.ఏ వచ్చిన వారికి ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రిజల్ట్స్ లో కూడా నారాయణ విద్యా సంస్థలు స్టేట్ ఫస్ట్ రిజల్ట్ వచ్చాయన్నారు. అలాగే తెలంగాణలో కూడా టెన్త్ ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు నెంబర్ వన్ గా నిలిచాయన్నారు పేరెంట్స్,టీచర్స్ మేనేజ్మెంట్ ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్స్ ఆజాద్, భవాని,నూర్, ప్రిన్సిపల్స్ సరిత,కౌర్, సవిత, సత్యవాణి, శారద,శివకుమార్, నాగరాజు,వెంకటేష్, ప్రవీణ తో పాటు నారాయణగూడ జోన్ 10 జిపిఎ సాధించిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ లో చేరికలు..



ప్రజావినికిడి,(కంటోన్మెంట్): బుధవారం రోజు కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్-7 కాంగ్రెస్ సీనియర్ నాయకులు సరిత ఆధ్వర్యంలో పెద్ద కమేల,చిన్న కమెల నుండి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుధవారం రోజు కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ గణేష్ సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. చేరిన వారిలో సుధాకర్ అశోక్ , భాస్కర్,మహేష్,అన్ను తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ షాద్ నగర్ మున్సిపాలిటీ బూత్ అధ్యక్షుల సమావేశం విజయవంతం..




ప్రజావినికిడి,(షాద్ నగర్):
మున్సిపాలిటీ అధ్యక్షులు కొరమోని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఇన్చార్జి అందే బాబయ్య కార్యక్రమంలో పాల్గొన్న పార్లమెంటు కో కన్వీనర్ అమడపురం నరసింహ గౌడ్,నియోజకవర్గ ఎలక్షన్ ఇంచార్జ్ బండా వెంకటరమణ పార్లిమెంట్ ఎన్నికల లో బీజేపీ అభ్యర్థి డి కె అరుణమ్మ గెలుపే లక్ష్యంగా బుధవారంరోజు షాద్నగర్ పట్టణ బీజేపీ కార్యాలయం లో మున్సిపాలిటీ కి సంభందించిన 43 పోలింగ్ బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా అందే బాబయ్య పాల్గొని పార్లమెంట్ ఎన్నికలలో బూత్ అధ్యక్షులు పాత్ర ఎంతో క్రియాశీలకమని ప్రతి బూతులో కార్యకర్తలు అనుసరించాల్సిన ఎన్నికల ప్రణాళికపైన బూత్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేస్తూ, మోదీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఏ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి,బిజెపి ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఓటరుకు వివరిస్తూ, దేశానికి సమర్థవంతమైన నాయకత్వం బిజెపి అందించిందని మరొకసారి బిజెపికి ఓటు వేసి మోడీని ప్రధానమంత్రి చేసే విధంగా ప్రతి పోలింగ్ బూత్ అధ్యక్షుడు తన వంతు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాతపల్లి కృష్ణ రెడ్డి,శేరి విష్ణువర్ధన్ రెడ్డి,దిడ్డి గోపాల్,బాల్ రెడ్డి,జంబుల నరసింహులు, పసిలోటి శ్రావణ్, మంగ విజయ్,భాగం మధు,శ్యాంసుందర్, కాసోజు శివ,గంద్రతి శివశంకర్, సుబ్రహ్మణ్యం,అందేల సందీప్ యాదవ్,కే రాజు,గంగాపురం సురేష్,లింగారం సాయి గౌడ్,గట్టొజు విజయ్,శ్రీనాథ్,43 మంది అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచ గతిని మార్చిన రోజు మేడే : శ్యామల యాదగిరి..



ప్రజావినికిడి,(నాగోల్): మే డే సందర్భంగా జైపూరి కాలనీ చౌరస్తాలో జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బషీబిర్ అలీ చేతుల మీదుగా జెండా ఎగరవేయడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో మే డే ఎలా వచ్చిందో కార్మికుల శ్రమ గురించి జైపూరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామల యాదగిరిమాట్లాడుతూ,1886 లో 18 గంటల పనిని 8గంటలకు తగ్గించాలని అమెరికా దేశంలో చికాగో నగరంలో జరిగిన పోరాటంలో కార్మికులు వేలాది మంది చనిపోయి ఏరులై పారుతున్న వారి రక్తం లో పుట్టింది.ఈ ఎర్రజెండా అని ఆ పోరాటంలో 8గంటల పని దినాలు సాధించుకున్నారు. అందుకే మే1న కార్మికుల పండుగగా ప్రపంచ వ్యాప్తంగా నేడు మేడే ను జరుపుకుంటున్నారు.అని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ శంకర్, శ్రీనివాసులు,జనరల్ సెక్రెటరీ రాహుల్ పోతని,జాయింట్ సెక్రెటరీ కస్తూరి అశోక్, రాజు యాదవ్,శ్రీశైలం యాదవ్,రమేష్, అమరేందర్,శ్రీనివాస్ సిహెచ్.వెంకటేష్ రాజ మల్లయ్యే ఏ. వెంకటేష్ కాలనీవాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలంగాణలో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులను ఎంపీలుగా గెలిపించుకుంటాం...

## బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు




ప్రజావినికిడి,(హైదరాబాద్):
తెలంగాణలో అన్ని పార్లమెంట్ పరిధిలో బరిలో ఉన్న బీసీ అభ్యర్థులను పార్టీలకు అతీతంగా గెలిపించుకొని పార్లమెంటుకు పంపే విధంగా బీసీ సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకెళుతున్నట్లు బీసీ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు అన్నారు.బుధవారం రోజు బీసీ సమాజ్ ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ,బీసీ సమాజ్ చాలా రోజులుగా తెలంగాణలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో తమ బీసీ సమాజ్ ఆధ్వర్యంలోని కుల సంఘాల, ప్రజా సంఘాల ద్వారా 'మన ఓటు మనమే వేసుకుందాం' అనే ఒక నినాదంతో ముందుకెళ్తూ పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో బరిలో నిలిచిన బిసి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు.తెలంగాణలోని కొన్ని నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులుగా రెడ్డి వర్గానికి చెందిన వారిని బరిలో నిలపడం జరిగిందన్నారు.అక్కడ ఇండిపెండెంట్ గా బరిలో ఉన్న బీసీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి తమ సంఘాల ద్వారా,అన్ని మండల కేంద్రాల్లో పని చేస్తూ బీసీ అభ్యర్థి గెలుపే ద్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.అన్ని ప్రధాన పార్టీలకు బీసీ జనాభా అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీసీలకు పార్లమెంట్ సీట్లు కేటాయించాలని చాలా సందర్భాల్లో ఆయా పార్టీల అధ్యక్షులకు లేఖల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. అయినా బీసీలకు ఇవ్వకుండా రెడ్డిలకు ఇచ్చిన స్థానాల్లో వాళ్లను ఓడించడమే ధ్యేయంగా ముందుకెళ్లి, అక్కడ బీసీ అభ్యర్థిని గెలిపించుకుంటామని సంగెం సూర్యారావు అన్నారు.మల్కాజిగిరి నుంచి ఈటెల రాజేందర్, భువనగిరి నుంచి బూరనర్సయ్య గౌడ్, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి ధర్మపురి అరవింద్, మెదక్ నుంచి నీలం మధు ముదిరాజ్, చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సికింద్రాబాద్ నుంచి పద్మారావు గౌడ్, హైదరాబాద్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ లకు బీసీ సమాజ్ మద్దతు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడాల శ్రీనివాస్ సాగర్, యువజన నాయకుడు నల్లతీగల రాజు, హైదరాబాద్ జిల్లా నాయకులు మానేకర్ విజయ్ కుమార్,జల్లి సావంత్ గిరి మందుల మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి పార్లమెంట్ లో బీజేపీ కి బిగ్ షాక్..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
ఈటల రాజేందర్ అత్యంత సన్నిహితుడు వనస్థలిపురం బీజేపీ కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగింది.అనంతరం మల్కాజ్‌గిరి లోకసభ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం త్వరలో మరికొందరు బిజెపి %ు% టీఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుంది అని ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది.

# మరో ప్రపంచ స్వాప్నికుడు శ్రీ శ్రీ

**తెలుగు సాహిత్యంలో మహా ప్రస్థానం శ్రీ శ్రీ ని శిఖరాగ్ర కవి గా నిలిపింది అన్నారు. తెలంగాణ టూరిజం శాఖ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త..**




ప్రజావినికిడి,(నాగోల్):
బుధవారం నాగోల్ లోని కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీ లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో మహాకవి శ్రీ శ్రీ 115 వ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస గుప్త ప్రసంగిస్తూ భావ కవి గా,విప్లవ కవిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీ శ్రీ, సంప్రదాయ కవిత్వానికి భిన్నంగా వాడుక భాష లోని పదాలతో గొప్ప భావాలను పలికించారు అన్నారు..సినీ కవి గా ఎన్నో ఆణి ముత్యాలలాంటి పాటలను అందించారు. అంటూ.. అయన రాసిన ' కలకానిది విలువైనది'తెలువీర లేవరా 'లాంటి గీతాలు చిర స్మరనీయాలు అంటూ ప్రస్తుతించారు. ఆయన మరో ప్రపంచ స్వాప్నికుడు, సమసమాజ ప్రేమికుడు అంటూ ప్రశంసించారు. గౌరవ అతిథి గా పాల్గొన్న ప్రముఖ సినీ కవి,దర్శకుడు డా. వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ శ్రీ శ్రీ జీవిత పరిచయం చేస్తూ ఆయన రాసిన కావ్యాలను,కమనీయ సినీ గీతాలను విశ్లేషించి ప్రస్తావించారు. అరవై అయిదు ఏళ్ల క్రితం ఆయన రాసిన పాడవోయి భారతీయుడా పాటలోని అవినీతి, బంధు ప్రీతి,చీకటి బజారు,అలుముకున్న ఈ దేశంఎటు దిగజారు,పాట ఇప్పటి పరిస్థితుల్లో కూడా అన్వయం కావడం ఆయన దూరదృష్టికి అద్దం పడుతుంది అంటూ అయనను కీర్తించారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కోర్టు సొసైటీ అధ్యక్షుడు బాజి రెడ్డి శాయి రెడ్డి, బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు పిల్లలమర్రి రమేష్, 'సాహితీ కిరణం'సీనియర్ పాత్రికేయులు రామచంద్ర రావు , మదర్ థెరీసా ఫౌండేషన్ అధ్యక్షుడు చేపూరి శంకర్ తో పాటు పలువురు సాహిత్యాభిమానులు ఈ కార్య క్రమం లో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి కడంపల్లి సదానందం గౌడ్ రాజీనామా

**బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బిజెపి పార్టీలో చేరిక..**





ప్రజావినికిడి,(కొత్తూరు):
కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి సదానంద గౌడ్ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ సమక్షంలో బిజెపిలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాల్గొన్నవారు బిజెపి పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి, కేశంపేట్ మండల అధ్యక్షుడు నరసింహ యాదవ్,తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన చేరిన వనంపల్లి గ్రామ బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ కార్యకర్తలు...



**ప్రజావినికిడి,(కొందుర్గు):** జిల్లేడు చౌదర్ గూడెం మండలంలోని వనంపల్లి గ్రామా%శీ% మాజీ గ్రామ సర్పంచ్ కవిత గోపాల్ రెడ్డి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాల్గొన్న పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి.. వచ్చే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మీ మండలం నుంచి నాకు భారీ మెజార్టీ ఇవ్వాలని కోరిన అభ్యర్థి వంశీచంధ్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినారు ఆగస్టు 15 లోపు రైతులకు రెండు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని ఎమ్మెల్యే వీర్ల పల్లి, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు.


# మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి నిగెలిపించండి..

## -ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో భారస పార్టీ అభ్యర్థి రాగిడి లక్మారెడ్డి కి మద్దతుగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని చంపాపేట నందు నిర్వహించిన ప్రచారం నందు పాల్గొన్నారు.

# వైద్యరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న క్రాస్ ఫ్యామిలీ హెల్త్ కేర్..





ప్రజావినికిడి,(చర్లపల్లి):
స్కాల డెంటల్ కేర్ హాస్పిటల్ చిన్న చర్లపల్లి వారు స్థాపించిన అనతి కాలంలోనే వైద్యరంగంలో కొత్త ఓరవడి సృష్టిస్తూ తక్కువ ధరలో మెరుగైన వైద్యాన్ని ప్రజలకు అందిస్తూ, సుమారు 300 కి పైగా ఫ్రీ మెగా హెల్త్ మెడికల్ చెకప్ క్యాంపులు నిర్వహించి వేల మంది పేషెంట్లకు అన్ని విధాల సూచనలు సలహాలు ఇస్తూ మెరుగైన వైద్యం అందిస్తూ ముందుకు వెళు తున్న నేపథ్యంలో మే డే సందర్భంగా ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ హెల్త్ క్యాంపులో డాక్టర్ జనరల్ ఫిజీషియన్ అభిలాష్, షుగర్ వైద్య నిపుణులు డాక్టర్ హరిబాబు,పల్మనాలజిస్టు డాక్టర్ దివ్య , మరియు డెంటర్ వైద్య నిపుణులు డాక్టర్ వైష్ణవి,డాక్టర్ చాణక్య, వీళ్ళందరూ 72 మందికి రకరకాల జబ్బులకు వైద్యం అందించి మెగా ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ ను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ డైరెక్టర్ క్రాస్ ఫ్యామిలీ హెల్త్ కేర్ , స్కాల డెంటల్ కేర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ శరత్ చంద్ర రెడ్డి, ఆదూరి సుమలత రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలు నిర్వహించాలి..

**కార్మిక చట్టాలను కాలరాస్తున్న మతోన్మాద బిజెపిని ఓడించండి..**
**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు..**






ప్రజావినికిడి,(షాద్ నగర్):
అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడే ను షాద్నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం నుంచి పట్టణంలో పురవీధుల గుండా కార్మికులతో ర్యాలీ నిర్వహించి పట్టణంలోని వివిధ రకాల కార్మికుల జెండాలను ఎగరవేయడం జరిగింది. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు మాట్లాడుతూ
మేడే పోరాట స్ఫూర్తితో పెట్టుబడిదారుల , దోపిడీ దారులు, అణిచివేతలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించుకుంటూ, కార్మిక వర్గ ఐక్యతను కాపాడుతుకుంటూ ప్రపంచ కార్మిక వర్గం ముందుకు సాగుతుందని అన్నారు. ఆనాడు ప్రపంచ కార్మిక వర్గం 8 గంటల పని దినం కోసం రాక్తార్పణ చేసి హక్కులు సాధించుకున్నారని, ఈనాడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత విదేశీ పెట్టుబడి దారుల మోజులో పడి దేశ కార్మిక వర్గం యొక్క హక్కులను వారి పాదాల చెంత పెట్టి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని, అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న హక్కులను పార్లమెంట్ లో మాకు బలం ఉందని సాకుతో కార్మిక వర్గ హక్కులను చట్టాలను ఒక్కొక్కటిగా మార్చుకుంటూ వెళ్తున్నారని, భవిష్యత్తులో భారతదేశ కార్మిక వర్గం మళ్లీ బానిస కాలంలో పని చేసినట్టుగా భారతదేశ కార్మిక వర్గాన్ని వెనక్కి తీసుకెళ్తున్నారని విమర్శించారు. అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనాల చట్టం, పిఎఫ్,ఈఎస్ఐ లాంటి కనీస చట్టాలకు దూరంగా కార్మిక వర్గం నెట్టబడుతుందని, బిజెపి ప్రభుత్వం ఇదే కాకుండా కార్మిక వర్గం మధ్యన చిచ్చుపెట్టేటట్టుగా కులాలు,మతాలు విభజన చేసి కార్మిక వర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసే దిశగా ప్రయాణం చేస్తుందని,దేశంలో లౌకిక తత్వం, ప్రజాస్వామ్యం విలువలను తగ్గించి కార్మిక వర్గ ఐక్యతకు భంగం కలిగించేటట్టుగా వ్యవహారం చేస్తున్నదని కాబట్టి మేడేస్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని,కార్మిక చట్టాలు,హక్కులను రక్షించుకోవడం కార్మిక వర్గం ఐక్యతను బలపరచడం కోసం, మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం నిర్వహించడానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని,రంగారెడ్డి జిల్లాలో కార్మిక వర్గం మేడేను విస్తృతంగా నిర్వహించి కార్మికులను చైతన్య పరిచి భవిష్యత్తులో జరిగే పోరాటాలకు కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజవర్గ ఇన్చార్జ్ శ్రీను నాయక్ గిరిజన సంఘం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్ సిఐటియు నాయకులు కావాలి రాజు చంద్రమౌళి కురుమయ్య లక్ష్మి సరిత జంగయ్య మల్లేష్,వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు. మున్సిపల్ వర్కర్ యూనియన్ యాదయ్య రాజు శ్రీను, బాబు వెంకటేష్ వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ పార్టీ లో చేరికలు..



ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
బుదవారం రోజు ఉదయం ఎల్బీనగర్ కాంగ్రెస్ ఎల్బీనగర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ నేతృత్వంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నుండి టి పి సి సి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , జక్కిడి ప్రభాకర్ రెడ్డి , మల్లారపు శాలిని,యం. డి.జానీమియా, గుర్రం శ్యాం చరణ్ రెడ్డి తదితరులున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినా వారిలో హయత్ నగర్ డివిజన్ నుండి యం.రాఖి గౌడ్ ఆధ్వర్యంలో,నాగోల్ డివిజన్ నుండి పెద్దవూర బ్రహ్మయ్య , వినయ్ కుమార్ ఆధ్వర్యంలో లింగోజిగూడ డివిజన్ నుండి జాజుల కిషోర్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిలో యం. డి షౌకతుద్దీన్,మండల శ్రీధర్,జాఫర్,రవి చందర్,నాగేశ్వర రావు , సత్యనారాయణ,శివ కుమార్,రమేష్ , శ్రీదర్,రేణుక,చైతన్య రాధ,సర్వర్,నాగిళ్ల యాదగిరి,పున్నం రాములు,జూపల్లి అంజయ్య , కానుగుల అభి,పగిళ్ల వెంకటేష్,జెల్ల రవీందర్,రేవల్లి అంజయ్య,చెన్నా రెడ్డి, బాలరాజు, పరశురామ్,నవాజ్ , మాణిక్యం,రాము తదితరులున్నారు .

# షాద్ నగర్ చౌరస్తాలో బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్



ప్రజావినికిడి,(షాద్ నగర్): పట్టణ అధ్యక్షులు కోరముని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా అందే బాబయ్యఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా, మల్చలం మురళి, వంశీకృష్ణ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు షాద్నగర్ పట్టణంలోని ముఖ్య కూడలిలో బిజెపి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జి అందే బాబయ్య మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి డీకే అరుణ గెలుపే లక్ష్యంగా పార్టీ అధిష్టానం నిర్ణయం ప్రకారం ప్రతి నియోజకవర్గంలో స్ట్రీట్ ట్ కార్నర్ మీటింగ్లను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే బుధవారం రోజు ముఖ్య కూడలిలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నాం, స్వాతంత్రం అనంతరం మొదటి సారిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని 65 ఏళ్ళు పాలించి దేశంలో భూమి నుండి ఆకాశం వరకు ప్రతి అంశంలో అవినీతికి పాల్పడి భారతదేశన్ని ప్రపంచ దేశాల ముందు అపఖ్యాతి పాలు చేసింది దేశాన్ని అన్ని విధాలుగా నిర్వీర్యం చేసి దేశ విభజన సమయం నుండి అనేక సమస్యలకు పరిష్కారం చూపకుండా దేశాన్ని అనేక సమస్యల వలయం లో బంధించిందని మోదీ గారు వచ్చిన తరువాత ణే దేశం లో 100% ప్రతి ఇంటికి విద్యుత్ కనెక్షన్ పూర్తి అయింది అని, లక్షల కిలోమీటర్ ల నూతన రహదారుల నిర్మాణం జరిగిందని, 500 ఏళ్ళ హిందువుల ఆరాధ్య దైవం శ్రీరామ చంద్రుని భవ్య రామమందిరం నిర్మాణం అయ్యిందని,పెదమహిళల ఆత్మభిమన రక్షణ కొరకు మరుగు దొడ్లు నిర్మించారాని,కరోనా మహమ్మారి నుండి ప్రతి ఒక్కరిని కాపాడుకునేందుకు ఉచిత వ్యాక్సిన్ ఇప్పించి దేశ ప్రజలను ప్రయోజనాలను కాపాడారు అని అందువల్ల ప్రజలందరూ ఆలోచించి బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ ని అత్యధిక మెజారిటీతో గెలిపించి దేశ మన మహబూబ్నగర్ పార్లమెంటు అభివృద్ధిలో భాగం కావాలని కోరుతున్నానని అన్నారు. మున్సిపాలిటీ అధ్యక్షులు కోరముని హరి భూషణ్ పటేల్ మాట్లాడుతూ,ఈ దేశాన్ని మత ప్రాతిపదికన రెండు ముక్కలు చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నేడు మండలి 'పట్టభద్రుల' నోటిఫికేషన్

## నామినేషన్ల స్వీకరణ ప్రారంభంఈ నెల 27న పోలింగు

**ప్రజావినికిడి,** హైదరాబాద్: తెలంగాణ శాసనమండలిలో పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం గురువారం నోటిఫికేషన్ జారీ చేయనుంది.
శాసనమండలిలో వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నిక కోసం గురువారం నుంచి ఈ నెల 9 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 13వ తేదీ వరకు ఉపసంహరణకు అవకాశం ఉంది. ఈ నెల 27న పోలింగు నిర్వహించి జూన్ 5న ఓట్ల లెక్కింపు చేపట్టాలని కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నియోజకవర్గం నుంచి గతంలో ఎమ్మెల్సీగా ఎన్నికైన డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి గతేడాది జనగామ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. ఈ ఉప ఎన్నికకు నల్గొండ జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారిగా నియమితులయ్యారు. పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు నల్గొండ జిల్లా కలెక్టర్‌కు నామినేషన్ పత్రాలు సమర్పించాల్సి ఉంటుంది

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు హైకోర్టు నోటీసులు

## కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుల చేరికపై విచారణ జూన్ 5కు వాయిదా



**మే 1 ప్రజావినికిడి,** హైదరాబాద్:
హైదరాబాద్, మే 1 : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనికి కౌంటర్ దాఖలు చేయాలని వారిని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వారిపై అనర్హత పిటిషన్‌ను ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పీకర్ కార్యాలయానికి అందజేశారు. ఈ నోటీసుల వ్యవహారంతో తెలంగాణ రాజకీయాల్లో కలకలం మొదలైంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి.. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులపై అనర్హత వేయాలంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు కె.పి. వివేకానంద హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ క్రమంలో వారిద్దరికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను జూన్ 5వ తేదీకి వాయిదా వేసింది.

# కాంగ్రెస్‌లో చేరిన మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**మే 1మే 1 ప్రజావినికిడి,** హైదరాబాద్:
హైదరాబాద్: భారాస నేత, మాజీమంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిణ్‌రెడ్డితో కలిసి గాంధీభవన్‌కు వచ్చిన ఆయన..
కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ సమక్షంలో పార్టీలో చేరారు. ఇంద్రకరణ్‌రెడ్డికి పార్టీ కండువా కప్పిన దీపాదాస్ మున్షీ కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. గాంధీభవన్‌కు వచ్చే ముందు భారాస పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను కేసీఆర్‌కు పంపించారు.

# వైఎస్సార్‌సీపీకి మద్దతివ్వండి

## ఏపీ ఓటర్లకు ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ విజ్ఞప్తి



**మే 1 ప్రజావినికిడి,** హైదరాబాద్:
ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వేళ ఏఐఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ సంచలన ప్రకటన చేశారు. ఏపీ ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సారధ్యంలోని వైసీపీకి మద్దతు పలికారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయాలని ఓటర్లను ఆయన కోరారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల హక్కులను పరిరక్షించేందుకు పాటుపడుతున్న అత్యంత లౌకికవాద నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ జాతీయాధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు అవకాశవాది అని, విశ్వసనీయత లేని నాయకుడని అన్నారు. బీజేపీ సారధ్యంలోని ఎన్డీయే ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లకు చరమగీతం పాడేందుకు వెనుకడుగువేయబోరని అన్నారు. కాగా ఏపీ ఎన్నికలు-2019లో వైఎస్సార్‌సీపీ పార్టీకి అసదుద్దీన్ ఒవైసీ మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. ముస్లిం జనాభా పెరుగుదలపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఒవైసీ మరోసారి ఖండించారు. ముస్లింలే ఎక్కువగా కండోమ్స్ వాడతారని పునరుద్ఘాటించారు. ఇదిలావుంచితే హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేస్తున్నారు. ఈ స్థానం నుంచి బీజేపీ నేత మాధవీ లత ప్రధాన పోటీదారుల్లో ఒకరిగా ఉన్నారు. ఒవైసీ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చుతూ ఆమె ప్రచారంలో దూసుకెళ్తున్న విషయం తెలిసిందే.

# ఫ్రీ బస్సు తప్ప అంతా తుస్సు


**ఆరు గ్యారంటీలూ ఆగమాగం**
**కాంగ్రెస్ అరచేతిలో వైకుంఠం చూపించింది**
**ఇంటి పార్టీగా బిఆర్ఎస్‌ను ఆదరించండి**
**నాపై నిషేధమా? 48గంటలు నిషేధం పెడితే**
**కార్యకర్తలు 96గంటలుకష్టపడతారు**
**అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్‌రెడ్డిపై మౌనమా?**
**ఇదేనా ఇసిన్యాయం మహబూబాబాద్**
**రోడ్‌షోలో మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్**



**మే 1 ప్రజావినికిడి,:**
మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి: ' మారుమూల గిరిజన ప్రాంతమైన మహబూబాబాద్ ను కెసిఆర్ జిల్లాను చేసిండు.. మరి ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి జిల్లాను రద్దు చేస్తామంటుండు..ఏమంటా రు' అని బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మహబూబాబాద్ ప్రజలను ప్రశ్నించారు. మానుకోట జిల్లా ఉండాలంటే మాలోత్ కవితను గెలిపించి, కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ సెంటర్‌లో నిర్వహించిన రోడ్ షోలో జనాలకు పిలుపునిచ్చారు.'కాంగ్రెస్ గత ఎన్నికల ముందు అర చేతిలో వైకుంఠం చూపించింది. లేనిపోని అమలు కాని ఎన్నో హామీలను గుప్పించి ప్రజలను ఏమార్చి, మోసం చేసి అధికారంలోకి వచ్చింది' అని ఆరోపించారు. కాంగ్రె స్ ఇచ్చిన హామీల్లో ఒక్క ఉచిత బస్సు తప్ప ఏదీ నెరవేర్చలేదన్నారు. సంక్షేమ పథకాలు మంచివేనని.. ఉచి త బస్సు ద్వారా ఆటో రిక్షా కార్మికులు రోడ్డున పడ్డారని.. అనేకమంది ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి వారికి అన్నివిధాలుగా న్యా యంచేయాలని.. వారి సమస్యల కోసం సాగే ఉద్యమాల్లో త మ పార్టీ వెంటనడుస్తుందన్నారు. దగా చేసిన కాం గ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిందేనని స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే ఇచ్చిన హామీలన్నీ కిందపడేస్తారని ఆరోపించారు. 'రైతులకు రైతుబంధు కెసిఆర్ ఎకరాకు పది వేలే ఇస్తాండు.. మేమైతే రూ.15 వేలు ఇస్తామన్నారు. కానీ ఒక్కరికైనా ఇచ్చారా రూ.15 వేలు అని ప్రశ్నించారు. కొత్తవి రాలేదు.. పాతవి ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. వడ్లు కొనేనాథుడే లేడని.. క్వింటాలుకు ఐదొందల బోనస్ కూడా బోగస్ అని పేర్కొన్నారు. ఐదు నెలల్లోనే పంటలు నీరు, కరెంటు లేక ఎండిపోయి రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ ఏమైందని.. మహబూబాబాద్, డోర్నకల్‌లో తాగునీటి కష్టాలతో ప్రజలు విలవిల్లాడుతున్నారన్నారు. కరెంటు సక్రమంగా సరఫరా కావడం లేదన్నారు. రైతు కూలీలకు నెలకు రూ.1200 ఇస్తామని చెప్పారు ఎక్కడైనా ఇచ్చారా అని నిలదీశారు. 'ఎలక్షన్ కమిషన్ నా మీద 48 గంటల నిషేధం విధించింది. అడ్డగోలుగా మాట్లాడినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై నిషేధం లేదు' అని అన్నారు.గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడంతో పాటు బంజారా భవన్‌ను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ నేతృత్వంలో నిర్మించుకున్నామని అన్నారు. 'గిరిజనుల చిరకాల వాంఛ అయిన గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసుకున్నాం. పది శాతం రిజర్వేషన్లు అమలు చేసుకున్నాం.. 70 ఏళ్లలో ఈ రాష్ట్రంలో పాలించిన ఏ ప్రభుత్వం ఈ పనులు చేయలేదు' అని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం మాత్రమే గిరిజనులకు మేలు చేసిందన్నారు. లంబాడీ బిడ్డలు, మేధావులు, గిరిజనులు, రైతులు ఆలోచన చేయాలన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనను బేరీజు వేసుకోవాలని కోరుతున్నానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతాపం చూపించి కాంగ్రెస్‌ను మట్టి కరిపించాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీకి స్వప్రయోజనాలు ఏమీ ఉండవని..అనుక్షణం పార్టీకి తెలంగాణ ప్రజల ప్రగతి, ప్రతి అడుగు, ప్రతి మాట ప్రజల పక్షమే అని అన్నారు. బిఆర్ఎస్ ఇంటి పార్టీ అని, ఈ పార్టీని ఆదరించి కాపాడుకోవాల్సిన బాధ్యత యావత్ ప్రజలపై ఉందన్నారు. గత ఐదేళ్లుగా ఎంపిగా మాలోతు కవిత కష్టపడి పనిచేస్తోందని, పార్లమెంట్‌లో తెలంగాణ హక్కుల కోసం పోరాడుతోందని అన్నారు. కవితను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని సభకు హాజరైన ప్రజలకు విజప్తి చేశారు. ఈ రోడ్ షోలో పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్ధి మాలోత్ కవిత, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, జనగామ ఎంఎల్ఎ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, డిఎస్. రెడ్యానాయక్, మాజీ ఎంఎల్ఎలు బానోత్ శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, రేగా కాంతారావు, హరిప్రియ నాయక్, ఎంఎల్‌సి తక్కెళ్లపల్లి రవీందర్ రావు, జడ్‌పి చైర్‌పర్సన్ కుమారి బిందు తదితరులు పాల్గొన్నారు.



# దేశమే దద్దరిల్లే, భూమే బద్దలయ్యే



## పుష్ప 2 ఫస్ట్ సాంగ్..

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సుకుమార్ దర్శకత్వంలో చేస్తున్న బిగ్గెస్ట్ ఫ్యాన్ ఇండియా మూవీ పుష్ప 2 పై ఏ స్థాయిలో అంచనాలు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మైత్రి మూవీ మేకర్స్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా ప్రతి అప్డేట్ కూడా సోషల్ మీడియాలో పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేస్తుంది. ఇక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మొదటి లిరికల్ సాంగ్ ను కూడా విడుదల చేశారు. దేవిశ్రీప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందించిన విషయం తెలిసిందే. ఇక సుకుమార్ దేవి కాంబినేషన్ అంటేనే అది బెస్ట్ ఆల్బమ్ అని చెప్పవచ్చు. అందులోనూ అల్లు అర్జున్ హీరో అంటే తప్పకుండా అతని స్టార్ ఇమేజ్ కు తగ్గట్టుగా దేవి ట్యూన్స్ రెడీ చేస్తూ ఉంటాడు. ఇక పుష్ప పుష్ప రాజ్.. అనే సాంగ్ ను కొద్దిసేపటి క్రితం విడుదల చేశారు. అందులో హీరో క్యారెక్టర్ ను హైలైట్ చేస్తూ సింగర్స్ పాడిన విధానం ఎంతగానో ఆకట్టుకుంటుంది.

నకాజ్ అజీజ్, దీపక్ బ్లూ పాడిన ఈ పాటలో పుష్పరాజ్ పాత్రను మరింత పవర్ఫుల్ గా హైలెట్ చేశారు. చంద్రబోస్ సమకూర్చిన సాహిత్యం మాస్ ఆడియెన్స్ కి మంచి కిక్ ఇచ్చేలా సాగింది. ‘నువ్వు గెడ్డం అట్టా సవరిస్తుంటే దేశమే దద్దరిల్లే, నువ్వు భుజమే ఎత్తి నడుస్తూ ఉంటే భూమే బద్దలయ్యే’ అంటూ పవర్ఫుల్ లైన్స్ తో గూస్ బంప్స్ తెప్పించారు. అలాగే ఎవరికీ తలవంచకుండా బాస్ లా బ్రతకాలి.. అమ్మకు దేవుడికి తప్ప ఎవరికీ తలవంచని పుష్ప అంటూ అతని క్యారెక్టర్ లోని అంశాలను సాంగ్ లో మరింత హైలెట్ చేశారు. మధ్యలో షూ వేసుకుని ఫోన్ మాట్లాడుతూ ప్రేమ్ రక్షిత్ కంపోజ్ చేసిన స్టెప్పులు కూడా మంచి కిక్ ఇస్తున్నాయి. ఇక ఈ పాటను తెలుగులోనే కాకుండా తమిళ్ మలయాళం బెంగాలీ కన్నడ హిందీ భాషల్లో కూడా విడుదల చేశారు. అయితే ఒకే తరహా సింగర్స్ తో కాకుండా ఆ భాషలకు తగ్గట్టుగా దేవి వేరే సింగర్స్ ద్వారా పాడించడం విశేషం. మొత్తానికి లిరికల్ వీడియో కూడా పుష్ప రాజ్ క్యారెక్టర్ ను మరింత హైలైట్ చేసే విధంగా కనిపిస్తోంది. సినిమా తప్పకుండా బాక్సాఫీస్ వద్ద సరికొత్త సెన్సేషన్ క్రియేట్ చేస్తుంది అని ఇదివరకే కొన్ని అప్డేట్స్ ద్వారా క్లారిటీ వచ్చేసింది. ఇక ఇప్పుడు ఈ మొదటి పాటతో కూడా అంచనాల స్థాయిని మరింత పెంచుతున్నారు. మరి ఈ పాట మొదటి 24 గంటల్లో ఏ స్థాయిలో రికార్డులను క్రియేట్ చేస్తుందో చూడాలి. ఇక పుష్ప సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 15వ తేదీన విడుదల చేయబోతున్న విషయం తెలిసిందే.

# అదృష్టానికి దగ్గరలో అందాల నిధి!



ఈ మధ్య కాలంలో వెండితెరకి పరిచయమయ్యే హీరోయిన్స్ .. కాస్తంత అందం ఉంటే చాలు, తమకి తాముగా మరిన్ని మెరుగులు దిద్దుకుంటూ ముందుకు దూసుకుపోతున్నారు. చాలామంది చాలా తేలికగా స్టార్ హీరోయిన్స్ దరిదాపుల్లోకి వెళ్లిపోతున్నారు. కానీ చక్కని కనుముక్కుతీరుతో .. యూత్ హృదయాలను పొలోమంటూ పడగొట్టిన నిధి అగర్వాల్ మాత్రం అదృష్టానికి దగ్గరలోనే ఆగిపోయింది. నిధి అగర్వాల్ తన కెరియర్ ను మొదలుపెట్టి ఏడేళ్లు దాటిపోయింది. ఈ ఏడేళ్లలో ఆమె ఏడు సినిమాలు మాత్రమే చేసింది. సాధారణంగా ఒక భాషలో ఒక హీరో ఒక సినిమా చేసేలోగా హీరోయిన్స్ ఓ మూడు నాలుగు సినిమాలు చేసేస్తూ ఉంటారు. కానీ నిధి అగర్వాల్ మొదటి నుంచి కూడా ఈ విషయంలో వెనకబడే ఉంది. యూత్ లో తనకున్న క్రేజ్ ను ఆయుధంగా చేసుకుని ముందుకు దూసుకెళ్లలేకపోయింది. నిజానికి నిధి అగర్వాల్ తరువాత ఇండస్ట్రీకి వచ్చిన ఆ స్థాయి బ్యూటీలు చాలా తక్కువ. తెలుగులో కంటే బాలీవుడ్ లో ఆమె ఎక్కువగా సక్సెస్ అవుతుందని కూడా చాలామంది అభిప్రాయపడ్డారు. కానీ ఆమె తన కెరియర్ ను పరిగెత్తించే విషయంలో చాలా బద్ధకంగా ఉందనే అభిప్రాయాన్ని అభిమానులు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఆమె చేతిలో ‘హరిహర వీరమల్లు’ .. ‘రాజా సాబ్’ సినిమాలు ఉన్నాయి. ఈ సినిమాల హిట్ తోనైనా ఆమె కెరియర్ పుంజుకుంటుందేమో చూడాలి.

# మా నాన్న విషయంలో నాకు కలిగిన బాధనే ‘బలగం’ : డైరెక్టర్ వేణు




ఆ మధ్య వచ్చిన ‘బలగం’ సినిమా ఒక సంచలనాన్ని సృష్టించింది. పాత కాలం నాటి రోజులను గుర్తుచేస్తూ, ఊళ్లో వాళ్లంతా కలిసి చూసిన సినిమా ఇది. అలాంటి ఆ సినిమాకి దర్శకత్వం వహించిన వేణుని ప్రశంసించనివారు లేరు. తాజాగా ‘ఆలీతో సరదాగా’ కార్యక్రమంలో పాల్గొన్న వేణు, ఈ సినిమాను గురించిన విషయాలను ఈ వేదిక ద్వారా పంచుకున్నాడు. “నేను 110 సినిమాలు చేసిన తరువాత ‘జబర్దస్త్’కి వెళ్లాను. కానీ మనసు మళ్లీ సినిమా వైపుకు లాగడంతో అటువైపు వెళ్లాను. సీరియల్స్ చేస్తున్నాడని సినిమా వాళ్లు పిలవడం మానేశారు. సినిమాలే చేస్తాడట అనేసి సీరియల్స్ వైపు నుంచి అవకాశాలు రాలేదు. ఆ సమయంలో నేను చాలా స్ట్రగుల్స్ ఫేస్ చేశాను” అని అన్నాడు.

“గతంలో నేను కొన్ని సినిమాలకు రైటర్ గా కూడా చేశాను .. ట్రాక్స్ రాశాను. అలా నా కోసం ఎందుకు రాసుకోకూడదని చెప్పి, నేను ప్రధాన పాత్రగా అనుకుని ‘బలగం’ రాసుకున్నాను. మా నాన్న విషయంలో నాకు ఎదురైన కొన్ని సంఘటనలను గుర్తుచేసుకుని, ఆ బాధను కాగితంపై పెట్టాను. అలా ఆ కథ పెరుగుతూ వెళ్లింది. జనంలో నుంచి పుట్టిన కథ కావడం వలన, చాలా వేగంగా కనెక్ట్ అయింది” అని చెప్పాడు.

# తారక్ ఎదురుగుదల సంతోషంగా ఉందన్న అనుపమ్ ఖేర్



## జూనియర్ ఎన్టీఆర్ పై అనుపమ్ ఖేర్ ఆసక్తికర ట్వీట్

‘ఆర్ఆర్ఆర్’ సినిమాతో జూనియర్ ఎన్టీఆర్ గ్లోబల్ ఇమేజ్ ను సంపాదించుకున్నారు. ఇప్పుడు ముంబైలో బేస్ పెంచుకునే పనిలో తారక్ ఉన్నారు. ‘వార్ 2’ బాలీవుడ్ మూవీలో తారక్ నటిస్తున్నారు. ఈ చిత్రంలో హృతిక్ రోషన్ కూడా నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ముంబైలో జరుగుతోంది. ఇటీవల తన భార్య ప్రణతితో కలిసి ఓ డిన్నర్ పార్టీకి తారక్ వెళ్లిన ఫొటోలు, వీడియోలు వైరల్ అయ్యాయి.తాజాగా తారక్ ను బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ కలిశారు. తారక్ ను కలిసిన ఫొటోను అనుపమ్ ఖేర్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. తన ఫేవరెట్ పర్సన్ తారక్ ను కలవడం సంతోషంగా ఉందని అనుపమ్ ఖేర్ అన్నారు. తారక్ పని చేసే విధానం తనకు ఎంతో ఇష్టం అని చెప్పారు. తారక్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

# యంగ్ స్టార్ నవీన్ చంద్రకి ఫాల్కే పురస్కారం



అందాల రాక్షసి సినిమాలో సూర్య పాత్రలో నటించడం ద్వారా ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించిన యంగ్ స్టార్ నవీన్ చంద్ర. నటుడిగా ఆ సినిమాతో విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్న నవీన్ చంద్ర కు ఆ తర్వాత ఎన్నో ఆఫర్లు వచ్చాయి. కేవలం హీరోగానే నటించాలనే ఉద్దేశ్యం పెట్టుకోకుండా విలన్ గా కూడా సినిమాలు చేశాడు. సినిమాల్లో హీరోగా, విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా చేస్తూ వస్తున్న నవీన్ చంద్రకు తమిళ సినీ ఇండస్ట్రీ నుంచి కూడా వరుసగా ఆఫర్లు వస్తున్నాయి. తాజాగా ఈయన మంత్ ఆఫ్ మధు అనే సినిమాలో నటించడం ద్వారా మరోసారి వార్తల్లో నిలిచాడు. ఆ సినిమాలోని నటనకు గాను నవీన్ చంద్ర విమర్శకుల ప్రశంసలు దక్కించుకున్నాడు. మంత్ ఆఫ్ మధు సినిమాలో అద్భుతమైన నటనకు గాను ప్రతిష్టాత్మకమైన దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్ లో ఉత్తమ నటుడిగా అవార్డును నవీన్ చంద్ర అందుకున్నాడు. ఈ అవార్డు నవీన్ చంద్రకు రావడం పట్ల యూనిట్ సభ్యులతో పాటు ఆయన సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు. ఫాల్కే అవార్డు పురస్కారంపై నవీన్ చంద్ర స్పందిస్తూ.. ఒక గొప్ప గౌరవం నాకు దక్కినందుకు చాలా సంతోషంగా ఉంది. కంటెంట్ ఉన్న కథలను ఎంపిక చేసుకుంటూ సినిమాలు చేస్తూ ఉన్నాను. ఫలితాలపై ఎక్కువ పట్టింపు లేకుండా నా బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నిస్తాను అన్నాడు. మంత్ ఆఫ్ మధు సినిమా అమెజాన్ ప్రైమ్ మరియు ఆహా ల్లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ మధ్య కాలంలో వరుసగా డిజిటల్ సినిమాలు మరియు సిరీస్ ల్లో నవీన్ చంద్ర కనిపిస్తూ సందడి చేస్తున్నాడు. ముందు ముందు మరిన్ని అవార్డులను అందుకోవాలని కోరుకుంటూ కంగ్రాట్స్ నవీన్ చంద్ర.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613